వైయస్ఆర్ కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 05 జూన్ 2026

## సుండుపల్లెలో క్రొత్త పంచాయతీ కొరకు అభ్యర్థన..

**సుండుపల్లి, జూన్04, ప్రభాతవార్త :**
సుండుపల్లి గ్రామం మేజర్ పంచాయతీ గా ఉన్నందున క్రింద కనబరిచిన పల్లెలకు అనుకూలముగా ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని జనసేన రాజంపేట పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గం నాయకుడు రామా శ్రీనివాస్, రాజంపేట సబ్ కలెక్టర్, ఇఆర్ఒకు వినతి పత్రం సమర్పించడం జరిగినది. నూతన పంచాయతీ క్రింది కొచ్చే పల్లెలు పెద్దబలితజపల్లి, చెన్నంశెట్టిపల్లె ,ఏటిగడ్డ రాసపల్లె, సామిసీనిగడ్డ హరిజనవాడ ,మల్లక్క గారి పల్లె, ఎల్లారెడ్డి గారి పల్లి ,రవీంద్ర నగర్ లో ,నివసిస్తున్న ప్రజలకు అనుకూలంగా దగ్గరగా ఉన్నటువంటి పెద్దబలిజపల్లి ను పంచాయతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కనుక పంచాయతీ అధికారి,మండల అభివృద్ధి అధికారి గమనించి సదరు ఈడీపల్లె పంచాయతీ యొక్క కార్యక్రమాలను కార్యకలాపాలను మేజర్ పంచాయతీ అయినటువంటి సుండిపల్లె గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజలు కోరుతున్నారు.





మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న రాంప్రసాద్‌రెడ్డి

# స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్న పార్టీలు

◆ సైకిల్‌పై ఇంటింటికి చంద్రబాబు ◆ జనంలోకి జగన్ సైన్యం




**రాజంపేట, జూన్ 4 ప్రభాతవార్త**
స్థానిక ఎన్నికల సమరానికి ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్ల పూర్తి సందర్భంగా జనంలోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక ప్రకటించారు. రెండేళ్లలో సాదాసీదా కార్యక్రమాలతో కాలం గడిపిన జగన్ పార్టీ కూడా స్థానిక సమరానికి సిద్ధమవుతోంది. గత నెలాఖరి నుంచి జిల్లా, నియోజకవర్గ, బూత్ స్థాయి సమావేశాలతో జగన్ స్థానిక సమరానికి సైన్యాన్ని సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు ఏకంగా 45 రోజుల పాటు సైకిల్‌పై జనంలోకి వెళ్లేందుకు పార్టీ నేతలు కూడా అదే విధంగా జనంతో మమేకమయ్యేందుకు ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు కార్యాచరణ ప్రకటించడం తెలిసిందే. మరోవైపు జగన్ స్థానిక ఎన్నికల యుద్ధానికి పార్టీ శ్రేణులకు తెగించి పోరాడాలి అనే విధంగా తెలుగుదేశం పార్టీకి ఎన్నికల్లో ఏకగ్రీవం కాకూడదని ప్రకటించి కీలక సంకేతాలను ఇచ్చారు. అప్పుడే బూత్ ఏజెంట్లను నియమించారు. సర్ కార్యక్రమంలో ఒక ఓటు కూడా అర్హులకు సంబంధించి తొలగించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతిపక్షంలో ఉన్నా పాలక పక్షానికి దీటుగా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు ఉండేలా చూస్తున్నారు. కాగా నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో జనంలో ఉండే అధికార టిడిపి స్థానిక ఎన్నికల్లో ప్రజలకు దగ్గరగా పనిచేస్తోంది. ఇప్పటికీ ప్రతి శుక్రవారం నియోజకవర్గస్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్నారు. అలాగే పార్టీని పరిగెత్తించేలా జోనల్ కోఆర్డినేటర్లు కూడా తెలుగుదేశం పార్టీ నియమించింది. పార్టీ అధినేత జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ఇంకా ప్రకటించలేదు. అయితే జనానికి దూరంగా ఉండే మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజక ఇన్చార్యులకు ఇప్పటికే సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జనంతో మమేకం కావడమే నేతలకు ఉండాల్సిన ప్రధాన లక్షణం అని స్పష్టం చేశారు. అలా జరగకపోతే ప్రత్యామ్నయంగా నిర్ణయం తీసుకుంటామని కూడా తుది హెచ్చరిక చేశారు. అభివృద్ధి పనులు ముమ్మరంగా మంజూరు చేస్తున్నారు. రెండేళ్లలో ఒక్క జిల్లాలో కేవలం ఉపాధి హామీ ద్వారానే 100 కోట్లు పైబడి పనులు జరిగాయి అంటే పార్టీ క్యాడర్ కు ఎంత జోష్ గా ఉంటుందో చెప్పవచ్చు. తాజాగా ఉపాధి హామీ పథకం ద్వారా మెటల్ రోడ్లు కూడా నిర్మించేలా ఆదేశాలు జారీ కావడంతో ఈ పనుల కోసం పోటీలు పడే అవకాశం లేకపోలేదు. ఇదే పార్టీకి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందనడం లోసందేహం లేదు. ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు ప్రతి ఇంటికి వెళ్లి రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నిర్ణయించి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు మంచి సంకేతాలు ఇచ్చేలా చంద్రబాబు ఆదేశించారు. అయితే వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి విధాన నిర్ణయాల మేరకు ఆ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ఏ మేరకు పరుగులు తీస్తాయనిది వేచి చూడాల్సిందే. ఎందుకంటే అధికారం లేకపోవడం రెండేళ్లలో




కేవలం నాలుగైదు కార్యక్రమాలు తప్ప జనంలోకి రాలేదు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా ఆ పార్టీని ఎండగట్టేందుకు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో జనంలోకి వెళ్లేందుకు జగన్ తాజా ప్రణాళిక ప్రకటించారు. గురువారం మేనిఫెస్టో పత్రాలు దగ్ధం చేయడం చేయగా ఈనెల8,9 తేదీలలో నియోజకవర్గస్థాయిలోను, 12న రాష్ట్రస్థాయిలోరు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ప్రజలు ఏ మేరకు స్వాగతిస్తారనేది వేచి చూడాల్సి ఉంది. ఎందుకంటే రాజంపేట బద్వేలు మినహా జిల్లాలో వారికి వైసీపీకి ఎమ్మెల్యే లేరు ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్న కొద్ది కార్యక్రమాలకే పరిమితి అవుతున్నారు అలాగే రాయంపేట ఎంపీ మిథున్ రెడ్డి రెండేళ్లలో రాజంపేటలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న లేదంటే అత్త పరిస్థితి అర్థం చేసుకోవచ్చు రాజంపేట మున్సిపాలిటీ ఎక్స్ ఎఫ్ సి ఓ మెంబర్గా ఉన్నప్పటికీ ఒక సమావేశంలో ఐదేళ్లలో హాజరు 4లో

### సర్కార్ బడుల్లో విద్యార్థుల కరువు

# ఎందుకో ?

■ లోపం ఎక్కడ ఎవరికి శాపం
■ ప్రభుత్వ తాయిలాలు మెండుగున్నా కనిపించని ఫలితం



**రాజుపాలెం, జూన్ 4, ప్రభాతవార్త.**
అందరికీ అందుబాటులో ఉన్నసర్కారు బడులన్నా చదువుకునే విద్యార్థులు వారి తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లిందని ప్రస్తుత పరిస్థితులు అద్దం పడుతున్నాయి. ఏడాది ఏడాదికి సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు కానీ తరుగుదల కనిపిస్తుంది అంటే, ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో, ఉన్నత పాఠశాలల్లో ఆరో తరగతి లో చేరే వారి సంఖ్య మెరుగుపడడం లేదని గణాంకాలు చెప్తున్నాయి. దీనికి కారణం లోపం ఎక్కడ ఉన్నది దీంతో ఎవరికి శాపం అవుతున్నది, ప్రభుత్వం ప్రోత్సాహకాలు తాయిలాలు అందిస్తున్నా ఫలితం కానరాలేదు ఎందుకని ప్రతి ఒక్కరిని వేధిస్తున్న ప్రశ్న. పాఠశాలలు తెరవకముందు బడిబాట, బడి పిలుస్తుంది, బడి పండుగ అంటూ ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు గ్రామాల్లో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలు నిర్వహిస్తున్నారు కానీ ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని చేసినా ప్రజలకు నమ్మకం కలగాలంటే వారి పిల్లలకు మంచి విద్యను బోధించాలని మంచి ఫలితాలు చూపించాలని కోరుకుంటున్నారు. దీనికోసం ప్రభుత్వం, విద్యాశాఖ ప్రణాళికలు తయారు చేసుకుంటే తప్ప సర్కార్ బడుల మనుగడ కు ముప్పు వాటిల్లకుండా ఉంటుంది. కొత్త హంగులతో ఆకర్షణీయమైన ప్రభుత్వ పాఠశాలలు అర్హత సాధించిన ఉపాధ్యాయులు, ఆట స్థలాలు, ఆహ్లాదకరమైన వాతావరణము ఉందని ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటే సరిపోదు, ఎందుకు విద్యార్థులు కరువు అవుతున్నారు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచలేకపోతున్నారు. వారి పిల్లల మంచి భవిష్యత్తు కోసం మంచి 4లో

### 'దివ్యాంగ శక్తి' పథకం కింద

# ఉచిత బస్సు పాసులు

**నందలూరు, జూన్ 4 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను గురువారం పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్ మోహన్‌రాజు పాల్గొని లబ్ధిదారులకు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన 'దివ్యాంగ శక్తి' పథకం దివ్యాంగుల పాలిట వరంగా మారిందన్నారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌ కర్యంతో పాటు వారితో ప్రయాణించే సహాయకుడికి 50 శాతం రాయితీ కల్పించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకు లు, కార్యకర్తలు దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించి, ఆ ర్టీసీ అధికారులతో సమన్వయం చేసి పాసులు సకాలంలో అందేలా కృషి చేశారని తెలిపారు. దీంతో దివ్యాంగులకు సమయం, ఖర్చు, శ్రమ తగ్గిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పసుపులేటి ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ నిద్దుల సుబ్బరాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

**బద్వేలు అర్బన్, జూన్ 4, ప్రభాతవార్త**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలాల నాయకులు, కార్యకర్తలు పోరుమామిళ్లలో భారీ నిరసన చేపట్టారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టోతో పాటు "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ" హామీ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, రైతు సంక్షేమం వంటి హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేసి, కొత్త హామీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేయడంతో పాటు, కొత్తగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని నాయకులు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు, ప్రస్తుతం చేస్తున్న పనులకు ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





అబద్ధపు హామీలతో ...

## ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

కూటమి మేనిఫెస్టో ప్రతుల దహనం

పులివెందులలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమం



రెండేళ్లు చంద్రబాబు వెన్ను పోటు అంటూ నిరసన చేస్తున్న దృశ్యం

**పులివెందుల, జూన్ 4 , ప్రభాతవార్త :**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మదన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా పెద్ద ఎత్తున పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కూటమి మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన హామీలు బూటకపు వాగ్దానాలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ"వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గం కూడా ప్రభుత్వ పాలనపై సంతృప్తిగా లేదని, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముద్దనూరు థర్మల్ కేంద్రానికి వెళ్లే రహదారిపై

# ముళ్లపొదల తొలగింపు

**ముద్దనూరు, జూన్ 04 ప్రభాతవార్త :**
ముద్దనూరు మండలంలోని థర్మల్ కేంద్రానికి వెళ్లే రహదారిపై పెరిగిపోయిన ముళ్లపొదల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ మే 26న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. రహదారికి ఇరువైపులా విస్తరించిన ముళ్లపొదలు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించడంతో పాటు ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమ స్యను స్థానిక ప్రజలు, వాహనదారులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ పరిష్కారం లభించలేదు. అనంతరం ఈ అంశంపై వార్త జాతీయ దినపత్రికలో కథనం ప్రచురితమవడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ముళ్లపొదలను తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో రహదారి పూ ర్తిగా పరిశుభ్రంగా మారి, వాహనాల రాకపోకలు సులభతరమయ్యాయి. ప్ర మాదాల ముప్పు కూడా గణనీయంగా తగ్గిందని స్థానికులు తెలిపారు. సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న సంబంధిత శాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వాహనదారులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





ముఖ్యమంత్రి గారూ!

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించండి.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

**వేంపల్లి: జూన్ 04 ప్రభాతవార్త**
విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని, ఇది కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని తులసి రెడ్డి అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ, బీసీ ఇబీసీ,కాపు,మైనారిటీ, దివ్యాంగుల విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించాలన్న ఉన్నతమైన ఆశయంతో 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించిందని వివరించారు. ఈ పథకం వల్ల లక్షలాదిమందిపై వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు పొంది,ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. అటువంటి గొప్ప పథకాన్ని వైకాపా, కూటమి ప్రభుత్వాలు నిర్వీర్యం చేయడం దురదృష్టకరమన్నారు.2023,24 విద్యా సంవత్సరంలో వైకాపా ప్రభుత్వం ఈ పథకం కింద మూడు క్వార్టర్లకు గాను 2000 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2025,26 విద్యా సంవత్సరానికి గాను నాలుగు క్వార్టర్లకు సంబంధించి రెండు వేల కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ 4వ పేజీలో



# మలేరియా వ్యతిరేకత మాసోత్సవాలు

**సిద్ధవటం, జూన్ 4 ప్రభాతవార్త**
మలేరియా, వ్యతిరేకత మాసోత్సవాల్లో భాగంగా వైద్య సిబ్బంది ర్యాలీని ర్వహించి దోమల నివారణ కొరకై పలు సూచనలు సలహాలు అందించారు మండలంలోని వంతాటి పల్లి గ్రామం లోని ఎస్సీ కాలనీలో పి కొత్తపల్లి వైద్యా ధికారి రంగలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మలేరియా వ్యతిరేకత మాసోత్స వాలు సందర్భంగా పలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి దోమల నివారణ కొ రకై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బ య్య మాట్లాడుతూ జూన్, 1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేకత మా సోత్సవాలు సందర్భంగా దోమలు కుట్టకుండా జాగ్రత్తలపై తెలిపామని గృహాల పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని రాత్రి వేళల్లో ప్రతి ఒక్కరూ దొంతర వాడి దోమలు కుట్టకుండా ఆరోగ్యవంతులుగా ఉండాలని, ప్లా స్టిక్ గ్లాసుల్లో, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ ఉంటే దోమలు ఉత్పత్తి చెందు తాయని తగు సూచనలు సలహాలు అందిం చామన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న అతికారి కృష్ణ



సిద్ధవటం, జూన్ 4 ప్రభాతవార్త

శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గురువారం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా పా ర్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రా క్షసుడు పాలన కొనసాగి గ్రామ గ్రామాన కులాల వారీగా చిచ్చు పెట్టి పబ్బం గడుపుకున్న గొడ్డలి పార్టీని రాష్ట్రంలో బిజెపి టిడిపి, జనసేన కూటమిగా ఏర్ప డి రాక్షసుడు పాలనను అంతం చేశామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు గమనిస్తున్నారని జనసేన పార్టీ లో జన సైనికులు వీర మహిళలు ఒక క్రమ శిక్షణతో పార్టీ సిద్ధాంత లకు కట్టుబడి ఉన్నారని డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని తెలిపారు రేణుక ఎల్లమాంబ అమ్మవారు ఆశీస్సులు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వానికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ జనసేన పార్టీ నేతలు అతికారి చి న్న వెంకటయ్య, పసుపులేటి గంగయ్య విజయ్ వీర మహిళలు పాల్గొన్నారు.

## కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

వీరపునాయునిపల్లి జూన్ 04 ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయము నందు గురువారం మండల అ ధ్యక్షుడు తులసి నాయుడు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన పులివెందులలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మంత్రి సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమం అభివృద్ధి

## సుపరిపాలనకు రెండేళ్లు

**టీడీపీ పట్టణ అధ్యక్షులు నామా వేమకుమార్**

వేంపల్లె: జూన్ 04 ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి టీడీపీ పట్టణ అధ్యక్షులు నామా వేమకుమార్ పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తుండగా, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పీఎంకిసాన్ సాయంతో కలిపి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని, పేదలు, కూలీల కోసం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. టాటా గ్రూప్ విస్తరణ, రిలయన్స్ బయోఎనర్జీ, గూగుల్ డేటా సెంటర్, అదానీ గ్రూప్, ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నామా వేమకుమార్ తెలిపారు.

## కొత్త తరహా విద్యా బోధన అందించాలి



పీలేరు జూన్ 4 ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు కొత్త తరహా విద్యాబోధన అందించాలని రాష్ట్ర పరిశీలకులు విజయకుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్షరాస్యతా అభివృద్ధికై ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఒకటి. రెండు తరగతుల విద్యార్థులకు ప్రాథమిక అక్షర జ్ఞానం. సంఖ్యాజ్ఞానం. కొత్తగా మారిన పాఠ్య పుస్తకాల మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ కలకడ ఎంఈవో మునీంద్రనాయక్, పీలేరు ఎంఈవో పద్మావతి. వాల్మీకిపురం ఎంఈవో వెంకటరత్నం. పరిశీలకులు కళావతి, రిసోర్స్ పర్సన్లు మునికృష్ణారెడ్డి, చంద్రశేఖర్, అఫ్రోక్‌అలి, జీవనకుమార్, అల్తాఫ్హుస్సేన్, రెడ్డి, నాగయ్య, ఆంజనేయులు, శంకరప్ప, ప్రసాద్, సుబ్రమణ్యం. ముఆష, భాదర్వల్లి, పీలేరు. కలికిరి, కలకద. కేవీపల్లె, వాల్మీకిపురం మండలాలకు చెందిన 250 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఎండిఎస్ ద్వారా అవగాహన

రామాపురం,జూన్ 04, ప్రభాతవార్త :

మండలంలోని సరస్వతిపల్లె గ్రామంలో పశు సంపద అభివృద్ధి పైన రైతులకు ఈఎండిఎస్ ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గురువారం డీపీఎం వెంకట మోహన్ మార్కెటింగ్ థీమాటిక్ లీడర్ విజయ్‌కుమార్ పీఎండీఎస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా రైతులకు సీడ్ పెల్లెటైజేషన్ (విత్తన గుళికల తయారీ) విధానం, దాని ప్రాము ఖ్యత మరియు ప్రయోజనాల గురించి వివరించారు. విత్తనాలకు జీవామృతం, మట్టి మరియు ఇతర సహజ పదార్థాలతో పూత వేయడం ద్వారా మొలక శాతం పెరగడంతో పాటు మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయని తెలిపారు.అనంతరం రైతు శ్రీమతి శ్యామల గారి వ్యవసాయ క్షేత్రంలో పీఎండీఎస్ విత్తనాలను విత్తడం జరిగింది. తదనంతరం పీఎండీఎస్ మేత క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన అధికారులు, పీఎండీఎస్ ద్వారా ఏడాది పొడవునా పశువులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన మేత అందుబాటులో ఉంటుందని, మేత కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పశుసంపదను సంరక్షించడంలో పీఎండీఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అలాగే పశుపోషణ వ్యయాలు తగ్గడం, పాల ఉత్పత్తి పెరగడం, పశువుల ఆరోగ్యం మెరుగుపడడం, నేల సారవంతత పెరగడం, జీవవైవిధ్యం అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు రైతులకు కలుగుతాయని తెలిపారు.

## చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్లు

### సూపర్ సిక్స్ హామీల సంగతేంటి చంద్ర బాబు..!



వైసీపీ నేతల ఆందోళన

పీలేరు జూన్ 4 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరిలో వైసీపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లో వైఫల్యం చెందిందని, ఎన్నికల హామీలు నీటిపై రాతలు గా మిగిలాయని, మరో సారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని వైసీపీ నేతలు విమర్శలుగుప్పించారు. చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదంతో కలికిరి జాతీయ రహదారి పక్కన ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం వైసీపీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి పేరుతో గృహిణులను వంచించారని పేర్కొన్నారు. విద్యా దీవెన, వసతి దీవన పేరుతో విద్యార్థులను చదువులకు దూరం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీని నెట్వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించ కుండా అనారోగ్యశ్రీగా మార్చారని ఘాటుగా విమర్శించారు. రెండేళ్ల కాలంలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా వృద్ధులను మోసం చేశారని అన్నారు. బీసీ, ఎస్సీ లకు 50 ఏళ్లకే పెన్షన్ అంటూ మోసం చేశారని తూర్పారబట్టారు. పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపారని అన్నారు. రైతు సంక్షేమం పేరుతో రైతులను దగా చేశారని, సమయానికి ఎరువుల ను అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే సూపర్ సిక్స్ హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైకాపా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కలికిరి మండల అధ్యక్షులు చింతల రమేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ హనీఫ్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. టి. డి హరి, రత్న శేఖర్ రెడ్డి, మధు రెడ్డి, రాహుల్ చక్రవర్తి, శివాజీ, సమీవుల్లా, ద్వారకనాథరెడ్డి, శామ్యూల్, ఖాజా, షౌకత్ అలి, అఫ్రీద్, సుభహాన్, నరేష్, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పీఎండీఎస్ కీలకం



రైతులతో మాట్లాడుతున్న డిపిఎం వెంకటమోహన్

లక్కిరెడ్డిపల్లి: జూన్ 04 ప్రభాతవార్త

మండల పరిధిలోని అప్పగొండగారిపల్లి గ్రామంలో డీపీఎం వెంకట మోహన్ పీఎండీఎస్ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో విత్తన గుళికలను తయా రు చేసి పీఎండీఎస్ విత్తడం జరిగింది. అనంతరం గ్రామంలోని పీఎండీఎస్ క్షేత్రాలను పరిశీలించిన డీపీఎం వెంకట మోహన్, మార్కెటిక్ తినాటిక్ లీడర్ విజయ్ రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పశుసంపద అభివృద్ధికి పీఎండీఎస్ ఒక సమర్థవంతమైన సాధనమని తెలిపారు. పీఎండీఎస్ ద్వారా ఏడాది పొడవునా పశువులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన మేత అందుబాటులో ఉంటుందని, ముఖ్యంగా ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడే మేత కొరతను అధిగమించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎండీఎస్ వల్ల పశుపోషణ వ్యయాలు తగ్గడం, పాల ఉత్పత్తి పెరగడం, పశువుల ఆరోగ్యం మెరుగుపడడం, నేల సారవంతత పెరగడం, జీవవైవిధ్యం అభివృద్ధి చెందడం వంటి అనేక ప్రయోజనాలు రైతులకు కలుగుతాయని వివరించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పీఎండీఎస్‌ను విస్తృతంగా ఏర్పాటు చేసుకొని పశుసంపదను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం చేయాలి



గాలివీడు. జూన్ 4. ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన నేను ప్రకారం ప్రతి ఒక్కరు మధ్యాహ్న భోజనాన్ని చేయాలని మండల విద్యాధికారీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథక నిర్వాహకులకు మరియు వారి సహాయకులకు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని అన్ని పాఠశాలలు శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండే విధంగా పిల్లలకు వండి పెట్టాలని తెలియజేశారు. నాణ్యమైన కూరగాయలను ఇతర వస్తువులను కొనుగోలు చేయాలని వంట చేసేముందు చేసిన తర్వాత తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రైనర్ ధనలక్ష్మి పేర్కొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో

నిమ్మనపల్లి జూన్ 4 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలంలోని రెడ్డివారిపల్లి, రాచవేటి వారి పల్లి స్వర్ణ గ్రామాలను తనిఖీ చేసి సిబ్బంది కి తగు సూచనలు చేసిన డిప్యూటీ ఎంపీడీవో మండల స్వర్ణ గ్రామాధికారి లక్ష్మీపతి యాదవ్ మరియు రమేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నిమ్మనపల్లి మండలం స్వర్ణ గ్రామాలు తనిఖీ చేసి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. తల్లికి వందనం వెరిఫికేషన్ మరియు ఈ కేవైసీ సిటిజన్ ఫీడ్బ్యాక్ రిజిస్టర్ లను ప్రతి సచివాలయంలో తప్పకుండా మెయింటైన్ చేయాలి అలాగే ప్రజలతో జవాబు దారితనంతో మెలగాలి. సమయపాలన పాటించాలి సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఏవో డిప్యూటీ ఎంపీడీవో స్వర్ణ గ్రామ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ రజిత మరియు గాయత్రి తదితర స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## కడప మున్సిపల్ కార్పొరేషన్ డీ లిమిటేషన్ పై హైకోర్టు స్టే..!

కడప కార్పొరేషన్ జూన్ 4 ప్రభాతవార్త:

కడప కార్పొరేషన్ డీ లిమిటేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. డి లిమిటేషన్ ప్రక్రియపై తాత్కాలిక స్టే మంజూరు చేసింది. కడప నగరంలో వార్డుల పునర్వి భజనలో నిబంధనలు పాటించలేదని ఆరోపణలతో కడప నగరం మాజీ కార్పొ రేటర్లు కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల వాదనలు హైకోర్టు పరిశీలించింది. డి లిమిటేషన్ ప్రక్రియపై తాత్కాలిక స్టే మంజూరు చేసింది. డీలిమిటేషన్‌లో అవకతవకలు జరిగాయని హైకోర్టును మాజీ మేయర్ పాక సురేష్ కుమార్ ఆశ్ర యించారు. తొలి పిటిషన్ దాఖలు చేశారు. తరువాత మాజీ కార్పొరేటర్లు మల్లికా ర్జున, బాలస్వామి రెడ్డి, షంషేర్ కూడా కోర్టును ఆశ్రయించారు. డీ లిమిటేషన్‌పై తదుపరి విచారణ చేపట్టనున్న హైకోర్టు. హైకోర్టు స్టేతో కడప రాజకీయ వర్గాల్లో డీలిమిటేషన్ వ్యవహారం చర్చనీయాంశంగా మారినది.

## ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తిని పరామర్శ

బద్వేలు అర్బన్, జూన్4, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని అట్లూరు మండ లం తంబల్లగొంది పంచాయతీ నబియా బాద్ గ్రామానికి చెందిన బాష కొద్ది రో జులుగా హెర్నియా వ్యాధితో బాధపడు తున్నారు. సోమవారం బద్వేల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుల సూచనల మేరకు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న తంబల్లగొంది పంచాయతీ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ డీలర్ దుంపల గంగిరెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాషను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. బాష కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబమని పేర్కొంటూ, ఆసుపత్రి ఖర్చుల విషయంలో వీలైనంత మేర రాయితీ కల్పించాలని వైద్యులను కోరారు. బాష త్వరగా కోలు కోవాలని గంగిరెడ్డి ఆకాంక్షించారు.

## నేడు మండల సమావేశం

దువ్వూరు, జూన్ 4, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ సభా భవన్ నందు శుక్రవారం ఉదయం 11 గం టలకు దువ్వూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి అ ధ్యక్షత వహిస్తారని, ఈ సమావేశంలో మంచినీటి సమస్య, విద్యుత్ సరఫరా, రెవెన్యూ, రేషన్ సరఫరా, చెరువులు అభివృద్ధి, ఉపాధి హామీ తదితర అం శాలపై చర్చ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు అలాగే జడ్పిటిసి హాజరు కావాలన్నారు. మండల స్థాయి అధికారులు తమ వార్షిక నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

### బద్వేల్‌లో ప్రభుత్వ భూముల

## ఆక్రమణలపై ఆరోపణలు

బద్వేల్, జూన్ 4, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారుల సహకారంతో పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరుగుతున్నాయని లిబరేషన్ పార్టీ ఆరోపించింది. ఆక్రమ ణదారులకు అధికారులు సర్వే నంబర్ల వివరాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల సమాచారాన్ని అందిస్తున్నారని పార్టీ నేతలు విమర్శించారు. పార్టీ నాయకులు గురువారం బద్వేల్‌లో మాట్లాడుతూ, గోపవరం మండలం శ్రీనివాసపురం పరిసర ప్రాంతాల్లోని సర్వే నంబర్లు 1848/1, 1848/4, 1852, 784లలో ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించబడుతున్నా యని ఆరోపించారు. ముఖ్యంగా రాధాకృష్ణమూర్తి అనే వ్యక్తి ప్రభుత్వ భూమి ని ఆక్రమించి కంచె ఏర్పాటు చేయడంతో పాటు గోడల నిర్మాణం చేపడు తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై బద్వేల్ తహసీల్దార్ ఫిర్యాదు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు. ఫిర్యాదుపై స్పందించిన రెవెన్యూ అధికారులు సంబంధిత స్థలాన్ని పరిశీలించి, అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.




# వైయస్సార్ విగ్రహం దగ్గర వైఎస్ఆర్సిపి నిరసన

మైదుకూరు, జూన్ 04, ప్రభాతవార్త:

మైదుకూరు నియోజకవర్గ వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలు గుదేశం ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చం ద్రబాబు చేసిన వెన్నుపోటు ప్రజలకు తెలియజేసేలా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జూన్ 4 నుండి 12 వరకు నిరసన ప్రదర్శనలో భాగంగా తెలు గుదేశం ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఇప్పటికీ మూడు బడ్జె ట్లు అయిపోయాయని ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చలేదని తెలి యజేసే దానికి ప్రతి మండలంలో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు అలాగే చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, ఎం తమందికి ఇచ్చారో చెప్పాలని అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి ఏమాత్రం పథకాలు చేశారో ప్రజలకు తెలియజేయాలని నిలదీశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన పింఛన్లు ఇవ్వకపోగా ఉన్న వాటిని కూడా తొలగించారని కుటుంబంలో తల్లికి వందనం ఎంతమంది ఉంటే ఎంత మంది పిల్లలకు వర్తిస్తుందని చెప్పి ఎంతమందికి ఇచ్చారో ప్రజలకు తెలియజేయాల న్నారు. దీపం పథకం ఎక్కడ అమలు చేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి సైకిల్ పై ప్రజల్లోకి వెళ్లి తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి పథకాలు గురించి వివరించాలని ఆదేశించారు. ప్రజల్లోకి మేము కూడా వస్తా ము వాళ్ళని కూడా రమ్మను ఏ కుటుంబానికి ఎన్ని పథకాలు ఇచ్చారు అడు గుదామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, ఎక్కడ అమలు చేశారని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నదాతలు సుఖంగా లేరని రైతులకు సక్రమంగా ఎరువులు ఇవ్వడం లేదని సబ్సిడీలు అందలేదని సరైన గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మహిళలకు ఫ్రీ బస్సులు అ న్నారు. అన్నిటికి ఇవ్వడం లేదు, విద్యార్థులకు ఫీజు రివర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఇలాంటి ఎన్నో పథకాల నీరుగారుస్తున్నారని గత ప్రభుత్వంలో వైయస్ జ గన్మోహన్ రెడ్డి చేయూత, అసరా, పొదుపు సంఘాలకు, అమ్మబడి, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, సున్నా వడ్డీ, బీమా సబ్సిడీలు, పింఛన్లు, కాపు నేస్తం, జగనన్న చేయూత, వాహన మిత్ర, అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా కల్పించామని. ఎన్నో పథకాలు అమలు చేసి ప్రతి ఇంటికి తెలియజేశామని చె ప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేశా లింగన్న, భూమిరెడ్డి. సుబ్బ రాయుడు, మూలే. భరత్ కుమార్ రెడ్డి, జ్వాలా అడ్వకేట్, బండి. నాగేం ద్రప్రసాద్, కిట్టు, శ్రీరాములు, సంజీవ రాయుడు, నరసింహ నాయక్, శ్రీని వాసులు రెడ్డి, నరసింహారెడ్డి, కిరణ్ మై, మాబు చాన్, రామదాసు, ఖాదర్ బాషా, పిల్లి నాగయ్య, డిటి శ్రీధర్, మండల నాయకులు, పట్టణ కార్యకర్తలు, వైయస్సార్ సిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అపద్దపు హామీల మేనిఫెస్టో, బాండ్ల ప్రతులు దహనం

**రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి**

సిద్దవటం జూన్ 4 ప్రభాతవార్త



చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'వెన్నుపో టు దినం' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మం డలంలోని కనుములోపల్లి అకేపాటి గెస్ట్ హౌస్ వద్ద ఎమ్మెల్యే గురువారం ని రసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మే రకు రాష్ట్రంలోని అన్ని మండల హెడ్క్వార్టర్స్‌లో నిరసనలు తెలుపుతున్నామ న్నారు. డీఎస్సీ అభ్యర్థులకు మోసం చేసి దొడ్డిదారిన బినామీలకు స్పోర్ట్స్ కో టాలో ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతాంగానికి పెద్దపీట వేసి సాగునీటి ప్రా జెక్టులు కట్టి అపర భగీరథుడు అయ్యారని ఆయన ప్రవేశ పెట్టిన ఫీజు రీయం బర్స్మెంట్ వల్ల ఎందరో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ప్ర యోజకులు అయ్యారన్నారు. ఆయన తండ్రి రాజారెడ్డి ని చంపినప్పటికి ఫ్యా క్షన్‌ను తదముట్టించేందుకు ఆయన హంతకులను సైతం వదిలేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అపద్దపు హామీలను నెరవేర్చలేక జగన్‌పై అపనిందలు వేస్తుందని ఆయన ఆరోపించారు. అనంతరం ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకం చేసి ప్రజలకిచ్చిన బాండ్లు, మ్యానిఫెస్టోల ప్రతులను వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు దహనం చేశా రు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, రాయలసీమ జోనల్ భూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ రెడ్డి, భూత్ కమిటీ మండల కన్వీనర్ నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారుతి పిల్లి, జిల్లా భూత్ కమిటీ అధ్యక్షులు నడివీధి సుధాకర్, జిల్లా జనరల్ సెక్రటరీ వలీచాన్, జిల్లా బూత్ సెక్రటరీ కాడే శివయ్య నాయుడు, కే. వై. వెంకటసుబ్బయ్య నాయుడు, జగదీష్ నాయుడు, ఎంపీటీ సీ దేరంగుల శివయ్య, మాధవరం1 మాజీ సర్పంచ్ అవ్వారు జానకి రామ య్య, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, శోభన్ రెడ్డి, జ్యోతి లక్ష్మీరెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, భూత్ కమిటీ అసిస్టెంట్లు, ఇదాయతుల్లా మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్లలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం

వేంపల్లె: జూన్ 04 ప్రభాతవార్త



గత రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని వేం పల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, జడ్పిటిసి ఎం. రవి కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి నిరసనగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురువారం వేంపల్లె మండల పరిధిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో ఈ కార్యక్ర మం చేపట్టారు. అనంతరం టీడీపీ మేనిఫెస్టో,సూపర్ సిక్స్ హామీలు,హామీల బాండ్లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా మెగా డీఎస్సీ,యువతకు ఉద్యోగాలు,మహిళలకు ఇచ్చిన హామీలు,రైతులకు చేసిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. "ప్రజల నమ్మకా న్ని చంద్రబాబు ప్రభుత్వం వమ్ము చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్. వేణుగోపాల్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కటిక. చంద్రశేఖర్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు రాహమతుల్లా ఖాన్, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామ కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, మహిళా నాయకురాలు భారతి, సల్మా, ఎంపీటీసీ లు, మాజీసర్పంచులు,నాయకులు,కార్యకర్తలు,అనుబంధ విభాగాల ప్రతినిధు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**చక్రాయపేటలో...** ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైఎస్ఆర్సిపి చక్రాయపేట మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డిలు విమర్శించారు. గురువారం చక్రా యపేట మండలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసినందుకు వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సూపర్ సెక్స్ హామీలు, హామీల బాండ్లను నిప్పు పెట్టి దగ్ధం చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నీది కింద నెలకు రూ 1500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయరెడ్డి, జిల్లా కార్యదర్శి రామ్నాజుల రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సభాపతి నాయుడు, జిల్లా పంచాయతీరాజ్ కా ర్యదర్శి శ్రీధర్ రెడ్డి, రైతు విభాగం కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, గంగయ్య, శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, శేషారెడ్డి, గౌస్ లాదం, గం గిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా బోదేషా వలి నియామకం

పీలేరు జూన్ 4 ప్రభాతవార్త:

బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న బోదేషా వలికి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా అదనపు బాధ్యతలు లభించాయి. కార్మిక సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్న ఉద్దేశంతో ఆయనకు ఈ పదవి దక్కింది. తిరుపతిలోని బిల్స్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ చేతుల మీదుగా బోదేషా వలి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బోదేషా వలి మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ గారికి కృతజ్ఞతలు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తాను. ఆటో కార్మికులతో పాటు అన్ని రంగాల కార్మికులకు ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతికుమార్ బోదేషావలి కు గజ పూలమాలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జనరల్ సెక్రటరీ మురళీధర్, డిస్కం అధ్యక్షులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లలిత సంగీత సరస్వతి



లలిత సంగీత సామ్రాజ్ఞి.. తేనెలూరే గళం, కోకిల స్వరంతో ఆణిముత్యా ల్లాంటి పాటలను ఆలపించిన తొలితరం సినీ నేపథ్యగాయని.. రావు బాల సరస్వతీదేవి (97) ఇక లేరు. లలిత సంగీత సామ్రాజ్ఞి.. తేనెలూరే గళం, కోకిల స్వరంతో ఆణిముత్యా ల్లాంటి పాటలను ఆలపించిన తొలితరం సినీ నేపథ్యగాయని. .

ఆమె అసలు పేరు సరస్వతీదేవి. 1937లో వచ్చిన 'బాలయోగిని' చిత్రంలో ఆమె పేరును 'బాల సరస్వతీ దేవి'గా వేశారు. అప్పటి నుంచీ అదే పేరు ఆమెకు స్థిరపడిపోయింది. సరస్వతీ దేవీ తన నాల్గవ ఏటనే స్వస్థలం గుంటూరులో రత్నమహల్ థియేటర్ స్టేజీ మీద పాటలు పాడారు. ఆరో ఏట హెచ్‌ఎంవీ గ్రామ్‌ఫోన్ రికార్డు కంపెనీ ద్వారా సోలోగా పాడి సంగీత ప్రియులను రంజింప జేశారు! దరిమిలా సినిమాల్లో తన అమృత గానంతో తెలుగు సినీ, సంగీత అభిమానుల హృదయాలలో చిరస్థానం సంపాదించుకున్నారు. కోలంక రాజాతో వివాహానంతరం 'రావు బాల సరస్వతి'గా మారారు. సరస్వతీ దేవి 1929 ఆగస్టు 29న మద్రాసులో.. తన అమ్మమ్మగారింట జన్మించారు. ఆమె తల్లిదండ్రులు విశాలాక్షి , పార్థసారధి దంపతులు. తండ్రి సొంతూరు గుంటూరు. సుప్రసిద్ధ సినీ నటి, దర్శకురాలు, నిర్మాత.. అయిన విజయ నిర్మల బాలసరస్వతికి స్వయానా మేనమామ కూతురు. రావు బాల సరస్వతీ దేవి తన తండ్రి ప్రోత్సాహంతో ఆలత్తూర్ సుబ్బయ్య వద్ద కర్ణాటక సంగీతం, ముంబైలోని వసంత దేశాయ్ దగ్గర హిందుస్థానీ సంగీతం నేర్చుకు న్నారు. హెచ్‌ఎంవీ వారి రికార్డులు విన్న దర్శకుడు సి.పుల్లయ్య ఆమెకు 'సతీ అనసూయ' సినిమాలో అవకాశం ఇచ్చారు. తెలుగు సినిమాలతో పాటు తమిళ, కన్నడ., సింహళ భాషల్లో రెండువేలకుపైగా పాటలు పాడారు.

**ఆమె పాటతోనే ప్రారంభం..** మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో 1940లో లలిత సంగీతం బాలసరస్వతి పాటతోనే ప్రారంభమైంది. తర్వాత 1948లో విజయవాడ ఆకాశవాణి కేంద్రం కూడా ఆమె గాత్రంతోనే శ్రోతలకు పరిచయమైంది. 1940–50లమధ్య కాలంలో ఎస్.రాజేశ్వరరావుతో కలసి ఆమె ఆలపించిన లలిత గీతాలు రేడియో, గ్రామ్‌ఫోన్ రికార్డుల ద్వారా తెలుగునాట మారు మోగాయి. కాని ఆమె ఆర్థిక ఇబ్బందులుఎన్నో. ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్‌ను కలసి తన కష్టాలను వివరించడంతో, హైదరాబాద్‌కు తరలి రావాల్సిందిగా ఆమెకు సూచించారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయసహకారాలు అందిస్తానని మాటిచ్చారు. అలా 1995లో సరస్వతి కుటుంబంతో సహా బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు మారారు. కానీ.. ఆమె వచ్చిన మూడు నెలలకే ఎన్టీఆర్ మరణించడంతో తమకు సాయం చేసేవారు లేక చాలా అవస్థ పడినట్లు ఓ సందర్భంలో బాలసరస్వతి చెప్పారు. తర్వాత జయలలిత సిఎంగా ఉన్నప్పుడు 'అన్నా' అవార్డుతో సత్కరించడంతో పాటు చెన్నైలో మూడు గదుల ఫ్లాటు, పదిలక్షల రూపాయల నగదును అందించారు. అలాగే ఏపీలోని గత ప్రభుత్వం పది లక్షల రూపాయల నగదుతో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేసింది. ఇంకా మరెన్నో అవార్డులు, సత్కారాలు

# దేశంలోనే అగ్రశ్రేణి సంపన్నురాలు



ప్రపంచ వ్యాప్తంగా చర్చ ఉండే ధనవంతుల గురించి ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ఆదాయల పరంగా ఆస్తులు ఎవరు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకోవాలనే ఆసక్తి చాలామందికి ఉంటుంది. ఈ విధంగానే పలు సంస్థలు ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కుబేరుల జాబితాను విడుదల చేస్తాయి. తాజాగా హురున్ సంస్థ 'ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025'ను విడుదల చేసింది. ఇందులో హెచ్‌సీఎల్ అధినేత్రి రోష్నీ నాడార్ మల్హోత్రా దేశంలోనే ధనవంతురాలైన మహిళగా నిలిచారు. ఈ జాబితాలో ఒక మహిళ టాప్-3లో చోటు దక్కించుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం! అంతేకాదు.. టాప్10లోనూ రోష్ని ఒక్కరే మహిళ కావడం మరో విశేషం! సుమారు రూ.2.84 లక్షల కోట్ల సంపదతో ఈ జాబితాలో మహిళల అగ్రస్థానంలో నిలిచిన రోష్ని గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

సలహాదారుగా... హెచ్‌సిఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, కిరణ్ నాడార్ల గారాలపట్టి రోష్ని (43). ఆమె 1982లో జన్మించారు. ఢిల్లీలోని వసంత్ వ్యాలీ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాకు వెళ్లిన ఆమె నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీలో కమ్యూనికేషన్స్ డిగ్రీ పట్టా పొందారు. అదే యూనివర్సిటీకి చెందిన కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. రోష్ని పలు ప్రతిష్టాత్మక గ్లోబల్ అడ్వైజరీ బోర్డుల్లో సభ్యురాలిగానూ కొనసాగుతున్నారు. ఇందులో ఎంఐటి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు సంబంధించిన డీన్స్ అడ్వైజరీ కౌన్సిల్, అమెరికా–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ , ది నేచర్ కన్జర్వెన్సీలూ ఉన్నాయి.

**అనుభవం వచ్చాకే..!** కుటుంబ పరంగా వ్యాపార సామ్రాజ్యం కొనసాగింపు చదువు పూర్తికాగానే తమ సంస్థల్లో భాగమవ్వాల నుకోలేదు. ఈ రంగంలో సొంతంగా అనుభవం గడించాకే కుటుంబ సంస్థలో చేరాలనుకున్నారు. అందుకు తండ్రి శివ్ నాడార్ కూడా మద్దతు తెలపడంతో మొదటగా సిఎన్‌బిసి, సిఎన్ఎన్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థల్లో ఇంటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత లండన్‌లో స్కైన్యూస్‌లో న్యూస్ ప్రొడ్యూసర్‌గా విధులు నిర్వర్తించారు. కొంత అనుభవం గడించిన తర్వాత 2009లో హెచ్‌సీఎల్‌లో భాగమయ్యారు. ఏడాది కాలంలోనే తన ప్రతిభాపాటవాలతో ఎదిగిన ఆమె.. 27 ఏళ్ల వయసులో సంస్థకు సీఈవోగా నియమితులయ్యారు.

**నాన్న ఇచ్చిన బహుమతి..!**
2020లో సంస్థ చైర్మన్ పదవి నుంచి శివ్ నాడార్ వైదొలగడంతో ఆ బాధ్యతను రోష్ని స్వీకరించారు. ఈ భారత్‌లో ఒక ఐటీ సంస్థకు అత్యున్నత స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించే మొదటి మహిళగా ఘనత సాధించారు. తనదైన వ్యూహ రచనతో హెచ్‌సీఎల్ సంస్థను లాభాల బాట పట్టిస్తూ.. దేశంలోనే ధనిక మహిళల్లో ఒకరిగా ఎదిగారు. ఈ ఏడాది 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా శివ్ నాడార్ హెచ్‌సీఎల్‌లోని తన 47 శాతం వాటాను రోష్నికి బహుమతిగా ఇచ్చి.. అటు తన కూతురిపై ఉన్న ప్రేమను, ఇటు స్త్రీశక్తిని చాటారు. ఈ సమయంలో విడుదల చేసిన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025 జాబితాలో 40 బిలియన్ డాలర్ల సంపదతో రోష్నికి 5వ స్థానం దక్కింది. ఇక తాజాగా విడుదల చేసిన 'ఎండిఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025' జాబితాలో ఏకంగా అగ్రస్థానానికి ఎగబాకిన ఆమె.. సుమారు రూ.2.84 కోట్ల సంపదతో దేశంలోనే శ్రీమంతురాలిగా నిలిచారు. ఇలా ఈ జాబితాలో ఒక టాప్3లో చోటు దక్కించుకోవడం ఇదే తొలిసారి కావడం



విశేషం! అంతకాదు.. టాప్10లోనూ రోష్ని ఒక్కరే మహిళ కావడం మరో విశేషం! అలాగే గత కొన్నేళ్లుగా ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి ప్రతిష్టాత్మక జాబితాలో చోటు దక్కించు కుంటూ ముందుకు దూసుకెళ్తున్న ఆమె.. ఫ్రాన్స్. అత్యున్నత పౌర పురస్కారం 'షెవలియర్ డె లా లీజియన్ డి హానర్' ను అందుకున్నారు.

**..సామాజిక సేవలోనూ..!** రోష్ని సామాజిక సేవలోనూ ముందుంటారు. 'శివ్ నాడార్ ఫౌండేషన్' ద్వారా నెలకొల్పిన పలు విద్యాసంస్థల్లో ఎంతోమంది పిల్లలకు ఉచితంగా విద్యనందిస్తున్నారు. వ్యాపారంలో ఎంత ఉన్నా సమయం దొరికితే ఫౌండేషన్ పనులను చూసుకుంటారామె. ఈ అవసరమైన పిల్లల అవసరాలు తెలుసుకోవడంతో పాటు వాళ్ల కోసం ఇంకా ఏమి చేయాలో ప్రణాళికలు వేసుకుంటారట. రోష్ని పర్యావరణ ప్రేమికురాలు కూడా. 2018లో 'ది హాబిటాట్స్ ట్రస్ట్'ను ఏర్పాట చేసి వన్యప్రాణులను, వాటి ఆవాసాలను పరిరక్షి ంచడానికి కృషి చేస్తున్నారు. అలాగే వన్యప్రాణి సంస్థలతోనూ కలిసి పనిచేస్తున్నారు. కోట్ల ఆస్తులు ఉన్నా రోష్ని మాత్రం ఎప్పుడూ సింపుల్గానే కనిపిస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తన తండ్రి చెప్పిన సిద్ధాంతాన్నే పాటిస్తున్నానంటున్నారీ బిజినెస్ లేడీ. రోష్ని తన సోల్మేట్ శిఖర్ మల్హోత్రాను 2010లో పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరూ ఏడేళ్లు స్నేహం చేసి ఒకరినొకరు అర్థం చేసుకున్నాక పెళ్లి చేసుకున్నారట. ప్రస్తుతం శిఖర్ మల్హోత్రా సంస్థలకు వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈ దంపతులకు అర్మాన్, జహాన్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఇక ఈ 'ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025'లో నైకా వ్యవస్థాపకురాలు ఫల్గుణీ నాయర్, బయోకాన్ ఫౌండర్ కిరణ్ మజుందార్ షా, అరిస్టా నెట్‌వర్క్ సిఇఓ–అధ్యక్షురాలు జయశ్రీ ఉల్లాల్, జోహో సహ–వ్యవస్థాపకురాలు రాధా వెంబు.. చోటు దకినకంచుకున్నారు. ఓవైపు తమదైన వ్యాపార దక్షతతో తమ సంస్థల్ని లాభాల దిశగా పరుగులు పెట్టిస్తూనే.. మరోవైపు దేశ ఆర్థికాభివృద్ధిలోనూ తమ వంతు పాత్ర

# అందానికి యాలకులు !

మిఠాయిలకు సువాసనలిచ్చే యాలకులు నోటి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తున్నారు. ఆహారం జీర్ణమయ్యేలా చేయడంతోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలకూ చెక్ పెడతాయనీ తెలుసు. అందాన్నీ పెంచుతాయనీ తెలుసా?



స్పూను చొప్పున యాలకుల పొడి, పంచదార, తేనె తీసుకుని బాగా కలపాలి. దీన్ని ముఖానికి మృదువుగా రుద్ది, పదినిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఈ స్క్రాబ్ మృతకణాలను తొలగించ డంతోపాటు చర్మానికి కావాల్సిన తేమని అందిస్తుంది. మాస్క్ ప్రయత్నిం చాలంటే స్పూను యాలకుల పొడికి చిటికెడు పసుపు, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే సరి. దీన్ని పావుగంటసేపు ముఖానికి రాసి, కడిగేయాలి. కప్పు రోజ్‌వాటర్‌ను స్పూను యాలకుల పొడి కలిపి, అరగంటసేపు నానబెట్టాలి. తరవాత వడకట్టి, స్ప్రే బాటిల్లో పోసు కోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచుకుంటే టోనర్లా పనిచేస్తుంది. యాలకుల్లో అక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌లో పోరాడి వృద్ధాప్యచాయలు త్వరగా దరిచేరకుండా చూడటమే కాదు... అనేక చర్మసమస్యల నుంచీ కాపాడతాయి. రక్తప్రసరణ మెరుగయ్యేలా చూస్తూనే చర్మకణాలకు న్యూట్రియంట్లు, ఆక్సిజన్ సరఫరా మెరుగయ్యేలా చేస్తుంది. తద్వారా యవ్వనవంతమైన చర్మం సొంతమయ్యేలా చూస్తాయి. ఎన్ని సుగుణాలో కదా... అలాగని చకచకా పూయడం మొదలు పెట్టేయొద్దు. ఇతర ఉత్పత్తుల్లాగే దీన్ని ముందు స్కిన్ టెస్ట్ చేసుకోండి. ఎర్రబడటం, దద్దుర్లు లేకపోతే... చక్కగా కొనసాగించండి.

# పోట్లాటలు వీటిపైనే..

వాదనలు, పోట్లాటలు... దాదాపు ప్రతి ఇంట్లోనూ ఉంటాయి. ఇవి ఆలూమగల మధ్యనే కాదు, తల్లిదండ్రులూ, పిల్లల మధ్యా వస్తుంటాయి. ఇవి దేని గురించి ఉంటాయనేదానిపై అమెరికాలో ఓ పరిశోధన చేశారు. ఇంట్లో 4–17 ఏళ్ల మధ్య వయసు పిల్లలు ఒక్కరైనా ఉన్న 593 మంది తల్లిదండ్రులపైన ఈ అధ్యయనం చేశారు. కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవడమే ఆలూమగల మధ్య వాదనలకు ప్రధాన కారణమట. ఆపై వారి భావోద్వేగాలు, పిల్లల పెంపకం, ఇంటి పనులు, ఆర్థిక అంశాలు.. దోహద పడుతున్నాయి. గత యాభయ్యేళ్లలో ఎన్నో సంస్కృతీ సంప్రదాయాలు, సాంకేతికంగా మార్పులు వచ్చినా దంపతుల మధ్య పోట్లాటలకు కారణాలు మాత్రం మారలేదట.



దీన్నిబట్టి భార్యాభర్తల అన్యోన్యతకు అవసరమయ్యే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అధ్యయనకర్తలు. తల్లిదండ్రులుటీనేజర్ల మధ్య చూస్తే... ఇంటి పనులు, గది శుభ్రత, సాంకేతిక అంశాలు, ఫోన్ వినియోగంపై వాదనలు ఉంటాయట. త్వరగా నిద్రకు ఉప క్రమించకపోవడం, నచ్చవంటూ ఆహారంలో కొన్నింటిని వదిలేయడం.. లాంటివి చిన్న పిల్లలతో వాదనలకు దారి తీస్తున్నాయట. చదువు, ఆర్థిక పరిస్థితి, వయసు.. లాంటివాటితో సంబంధం లేకుండా అన్ని ఇళ్లలోనూ ఇవి సాధారణంగా కనిపిస్తాయంటున్నారు. కుటుంబాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఇంట్లో పోట్లాటలు తగ్గి, బందాలు మరింత దృఢమవుతాయంటున్నారు పరిశోధకులు.

# బైఫేజిక్ స్లీప్ తెలుసా ?

**24 గంటల్లో రెండు దఫాలుగా నిద్రపోవడం...** పని ఒత్తిడీ, ఆందోళన, అలసట, మార్పులూ మహిళల్లో నిద్రలేమికి మూలకారణం. రాత్రి పదికి ముందే నిద్రకు ఉపక్రమించినా... నిద్ర పట్టేది మాత్రం ఏ పదకొండుకో, పన్నెండుకో... దీనివల్ల మహిళ అనారోగ్య సమస్యలు నానాటికీ చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. వీటినుంచి 'బైఫేజిక్ పరిష్కారం స్లీప్' విధానం అంటున్నారు నిపుణులు. సాధారణంగా మనం స్లీప్ మీద ఎక్కువగా ఆధారపడుతాం కదా... అంటే 7–8 గంటలు నిద్రపోవడం కాకుండా బైఫేజిక్ స్లీప్ లో రెండు సార్లు నిద్రపోవాలి. కుదరకో, నిద్ర పట్టకో రాత్రి 5 మాత్రమే నిద్ర పోతే మిగిలిన నిద్రను వీలున్న సమయంలో పూర్తిచేయాలని చెప్పడమే అంటే మధ్యాహ్నమో, ప్రయాణాల్లోనో, పని విరామాల్లోనో చిన్నగా కునుకు తీయాలి వీలున్నవాళ్లని 60 నుంచి 90 నిమిషాలు నిద్రకు కేటాయించ మంటున్నారు. వీలులేనివారు నుంచి 20 నిమిషాలపాటు పవర్‌న్యాప్ ప్రయత్నించమంటున్నారు. దీంతో ఒత్తిడి, అలసట తగ్గి... మానసిక సమస్యలు దరిచేరవట. చాలామంది ఇలా నిద్రపోయే వీలున్నా.. నిద్రపట్టదు, చుట్టూ ఉన్న వారు ఏమనుకుంటారో, యజమాని తిడతారు లాంటి పనుల మీదకి ధ్యాస మళ్లించుకుంటారు. దీనివల్ల అలసట మరింత ఎక్కువ, చేసే నాణ్యత, ఉత్పాదకత



# 'మారథాన్'కు సిద్ధమవుతున్నారా?

**ఈ రోజుల్లో చాలామంది ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో భాగంగానే వయసుతో సంబంధం లేకుండా జాగింగ్, రన్నింగ్.. ప్రస్తుతం చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి మారథాన్లలోనూ పాల్గొంటున్నారు. వీరిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.** పరుగు వల్ల కేవలం శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎన్నో ప్రయోజనాలు న్నాయంటున్నారు నిపుణులు, అయితే మొదటిసారి మారథాన్‌లలో పాల్గొనే వారు మాత్రం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితంగా గాయాలు పడకుండా ఉండొచ్చు. మరి ఆ జాగ్రత్తలేంటో తెలుసుకుందామా...?



**ఆరోగ్యంగా ఉన్నారా?** మారథాన్‌లో పాల్గొనే ముందు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేకుండా ముఖం ముందు ఓసారి హెల్త్ చెకప్ చేయించుకొని, డాక్టర్ సలహాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఇలా శారీరకంగా సిద్ధపడినప్పుడే గాయాలు పాలయ్యే ప్రమాదం తగ్గుతుందని అంటున్నారు.

**లక్ష్యన్ని పెంచుకుంటూ..!** మొదటిసారి రన్నింగ్ చేసేవారు వేగంగా, తొందరగా లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తారు. ఫలితంగా మోకాళ్ల నొప్పులు, కండరాలు పట్టేయడం, కీళ్ల నొప్పులు.. వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందు నుంచే మారథాన్కు సిద్ధం కావాలి. ఈ కోరికనే ప్రాక్టీస్ చేసేటప్పుడు.. ఒకేసారి లక్ష్యనికి గురిపెట్టకుండా.. కొద్దికొద్దిగా లక్ష్యన్ని చేరుకునేలా సాధన చేయాలి. ఉదాహరణకు.. మొదటి వారమంతా కిలోమీటర్ రన్నింగ్ సాధన చేస్తే.. రెండో వారం పాటు మరో కిలోమీటర్ కలుపుకొని రెండు కార్లు పరిగెత్తేలా ప్రాక్టీస్ చేయాలి. ఇలా వేగం పెంచుకుంటూ పోయినప్పుడు లక్ష్యసాధన సులభమవుతుందంటున్నారు. నిపుణులు ఈ గాయాలు బారిన పడే అవకాశాలు తగ్గుతాయంటున్నారు.



**మారథాన్ సాధనలో భాగంగా..** రన్నింగ్ చేయడం వల్ల శరీరంలో ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. అందుకు తగ్గట్టుగా ఆహారం తీసుకుంటేనే శరీరం తిరిగి దృఢంగా, ఉత్సాహంగా మారుతుంది. కాబట్టి తీసుకునే ఆహారంలో మార్పులు చేర్పులు చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఈ కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్.. వంటి పోషకాలు ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసుకోవాలంటున్నారు. అలాగే డీహైడ్రేషన్కి గురి కాకుండా ఉండేందుకు. సరిపడినన్ని నీళ్లు తాగడం కూడా ముఖ్యమే!

**యోగా, ధ్యానం!** రన్నింగ్ చేసేటప్పుడు కేవలం శారీరకంగానే కాదు.. మానసికంగా దృఢంగా ఉండటం ముఖ్యం. ఈ అనుకూల మనసులో ప్రతికూల ఆలోచనలు రాకుండా జాగ్రత్తపడాలి. యోగా, వ్యాసం మేలు చేస్తుంది. అలాగే ఇతరులతో మాట్లాడేటప్పుడు కూడా సానుకూల అంశాలకే ప్రాధాన్యమివ్వాలి. అన్నీ మిమ్మల్ని మారథాన్కు అన్ని విధాలుగా సంసిద్ధం చేస్తాయి.

# ఎవరి కర్మకు వారే బాధ్యులు

తన ఒక్కగానొక్క కుమారుడు పాము కాటుతో చనిపోవడంతో గౌతమి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే ఒక బోయ వాడు అక్కడికి వచ్చాడు. అచేత నుడైన బాలుణ్ణి, ఆ మాతృమూర్తి దుఃఖాన్ని చూసి కదిలిపోయాడు. పొదల్లో దూరిన పామును తీసుకొచ్చి తల్లీ! నీ వేదనకు కారణమైన ఈ సర్పాన్ని చంపుతాను అన్నాడు. అంత బాధలోనూ పామును చంపటానికి గౌతమి అంగీకరించలేదు. ఆ మూగజీవిని సంహరించి నంతలో తన పుత్రుడు తిరిగిరాడు కదాని వదిలేయమంది. కానీ బోయ పట్టువదల కుండా 'ఈరోజు నీ కుమారుణ్ణి పొట్టన పెట్టుకున్న ఈ పాము రేపు ఇంకొకరిని కాటేస్తుంది. చంపాల్సిందే!' అన్నాడు. ఇంతలో ఆ పాము నేను కాటేసిన మాట నిజమే! కానీ అది నా సంకల్పం కాదు. మృత్యువు నన్ను అలా ప్రేరేపించింది. బాలుడి మరణానికి నేను కారణం కాదు అంది. కానీ మృత్యువు చేతిలో ఉపకరణం అయ్యావు! నిన్ను 'చంపాల్సిందే' అన్నాడు బోయ. ఆ క్షణం మృత్యుదేవత ప్రత్యక్షమై ఈ బాలుడి అకాల మరణానికి పాము కాదు, నేను కాదు. కాలపురుషుడే కారణం అంది. అప్పుడు కాలపురుషుడు ప్రత్యక్షమై "నాయనా! లోకంలో ఎవరి దుఃఖానికీ మరొకరు కారణం కాదు. సుఖదుఃఖాలనేవి వారు చేసుకున్న కర్మల ఫలితాలు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అందుకు వారే బాధ్యులు. ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదు అని అదృశ్యమయ్యాడు. ఇది మహాభారతంలోని కథ.



ఆధ్యాత్మికం

# గుమ్మడి హల్వా



**కావలసిన పదార్థాలు**
ఎర్ర గుమ్మడి తురుము: ఒక కప్పు, నెయ్యి: పావు కప్పు, పాలు: అర కప్పు, చక్కెర: అర కప్పు, యాలకుల పొడి: చిటికెడు, తరిగిన బాదం, కాజు: పావు కప్పు.

**తయారీ విధానం:** స్టవ్ మీద పాన్ పెట్టి ఒక టేబుల్ స్పూన్ నెయ్యి వేసి, బాగా వేడయ్యాక గుమ్మడి తురుమును జోడించాలి. దాన్ని సన్నటి మంటపై ఐదు నిమిషాలపాటు వేయించాలి. వేగిన గుమ్మడి మిశ్రమంలో పాలు పోసి మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చక్కెర, యాలకుల పొడి కలుపుతూ దగ్గర పడనివ్వాలి. స్టవ్ మీద మరోపాన్ పెట్టుకుని మిగతా నెయ్యి వేసి కాజు, బాదం వేయించి నెయ్యితో సహా గుమ్మడి మిశ్రమంలో వేయాలి. నెయ్యి పైకి తేలే వరకు వేయించి దించుకుంటే కమ్మని గుమ్మడి హల్వా సిద్ధం.

# పిల్లలు గోళ్లు తెగ కొరుకుతున్నారా..

**పిల్లలు కొందరు తెగ గోళ్లు కొరుకుతుంటారు.** వారించినా వినరు. బెదిరిస్తే చాటుమాటుగా అయినా కొరికేస్తుంటారు. ఈ అలవాటును మాన్పించిన వారిలో కొందరి అనుసరణీయ చిట్కాలివీ... చేదు రాసి, తినేవి ఇచ్చి... ఎలాగో తెలియదు కానీ మా పాపకి ఏడాదిన్నరకే గోళ్లు కొరకడం అలవాటైంది. గోరుచుట్టూ చర్మాన్నీ వదిలేది కాదు.

ఎంత వారించినా వినదే! అందుకని కాకరకాయ, వేపాకు, కరక్కాయ రసాలు తీసి చేతులకు రాయడం మొదలు పెట్టా. ఆ చేదుకి వేళ్లు నోట్లో పెట్టుకోవడానికి వీలవ్వట్లేదని తెగ ఏడ్చేది. తరువాత మిల్లెట్స్, నువ్వులు, రాగులు, బెల్లం వంటివాటితో చేసిన చక్రాలు లాంటివి ఏదో ఒకటి చేతిలో ఉంచడం మొదలు పెట్టా. అప్రయత్నంగా అయితే వాటిని నోట్లో పెట్టుకునేది. చక్రాలు లాంటివైతే తినేది కానీ చేత్తో అన్నం తినడానికే భయపడేది... ఎక్కడ చేదు తగులనని! దీంతో స్పూను ఇచ్చి తినేలా చేశాం. ఎలాగైతేనేం ఆ చేదు భయంతో వేళ్లు పెట్టుకోవడం, గోళ్లు కొరకడం మాత్రం తగ్గాయి.

## మలేరియా అంతం... మనతోనే సాధ్యం



**బద్వేలు అర్బన్, జూన్ 4, ప్రభాతవార్త**

మనం ఆర్థికంగా ఎంత స్థితిలో ఉన్నా ఆరోగ్యం లేకుంటే అదంతా శూన్యమని మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ పేర్కొన్నారు. గురువారం బద్వేలు యుపిహెచ్‌సి పరిధిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రజలందరి సహకారంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. మలేరియా వ్యతిరేకం మాసోత్సవం కార్యక్రమం ఈనెల 30 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన పరుస్తామన్నారు. రాబోయే రోజులలో దోమలు లేని ప్రదేశంగా మనమందరం తీసుకురావాలన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు సొద్దల శ్రీరామయ్య, జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు.. కూటమి వైఫల్యాలపై విమర్శలు





**ముద్దనూరు, జూన్ 4 ప్రభాతవార్త:**

స్థానిక పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశించిన విధంగా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని, ప్రస్తుతం వాటిలో అనేక పథకాలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటం కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు వెన్నపూస పుష్పలత, ఉప మండల అధ్యక్షురాలు జేడీ ఇంద్రాణి, మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, రాజుల రామసుధాకర్ రెడ్డి, పుల్లయ్య యాదవ్, ఆకుల రవి, రామారెడ్డి, మణికంఠ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమేష్‌తో పాటు మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## ఉపాధి హామీ పనులపై పీడీ తనిఖీ



**నందలూరు, జూన్ 4 ప్రభాతవార్త :**

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్‌డీఏ పీడీ ఆదిశేషారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎర్రచెరువు, పాటూరు చెరువు కాలువల వద్ద చేపడుతున్న పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలు ఎన్ని గంటలు పనిచేస్తున్నారు, ఎంత మేర పనులు నిర్వహిస్తున్నారు, వారికి ఎంత కూలి అందుతోందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు మరింత ఉపాధి, అధిక వేతనం లభించేలా పలు సూచనలు చేశారు. పనుల నాణ్యతను పరిశీలించి నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన పీడీ, పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకంపై అధికారులకు సూచనలు చేశారు. మొక్కల పెంపకానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఆర్.ఎం. ప్రసాద్, ఏపీవో మురళి, జేఈ నరసింహులు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సాకేత్‌కు అభినందనలు




**సిద్ధవటం జూన్ 4 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పలువులు మేధావులు, విద్యా వంతులు ఉపాధ్యాయులు ముక్కర సాకేత్ విద్యార్థిని ఘనంగా అభినందించారు మండలంలోని వంతాటిపల్లి గ్రామంలో నివాసమున్న బూసి కృష్ణారెడ్డి, మనవడు, ముక్కర సాకేత్ జేఈఈ అడ్వాన్స్ 2026 ఫలితాల్లో 28వ ర్యాంక్ సాధించడం పై అభినందన సభ నిర్వహించి పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజ గోపాలయ్య మాట్లాడుతూ దేశ స్థాయిలో ప్రతిభను చాటి సిద్దవటం మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని రాబోయే రోజుల్లో విద్యార్థి సాకేత్ మరెన్నో విజయాలు సాధించాలని తెలిపారు సాయి స్కూల్ కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, గొప్ప విజయాన్ని సాధించిన విద్యార్థి సాకేత్, అన్ని రంగాలలో విజయం సాధించాలని ఇంతటి పేరు ప్రఖ్యాతలు మన సిద్దవటం మండలానికి తీసుకురావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు ఈ కార్యక్రమంలో బూసి కృష్ణారెడ్డి తల్లిదండ్రులు డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి నిర్మలాదేవి పార్ల శ్రీనివాసులు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారత్ సస్టైన్ బిలిటీ క్యాంపస్ మిషన్ 2026 అవార్డ్స్

కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీ ప్రతిష్టాత్మక గోల్డ్ సస్టైన్ క్యాంపస్ అవార్డ్ 2026 పొందింది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ !! సుస్థిర పర్యావరణ పరిరక్షణలో అవగాహన మరియు సుస్థిరత కొరకు భారత్ కు మద్దతుగా విద్యార్థులు , అధ్యాపకులు అర్థవంతమైన భాగ్యస్వామ్యం పట్ల నిబద్ధతను ప్రదర్శించినందుకు భారత్ సస్టైన్బిలిటీ ఎర్త్ వీక్ 2026 లో భాగంగా గత ఏప్రిల్ 22 నుండి 29 వరకు వివిధ పరిరక్షణ కార్యక్రమాలు , నిరంతర హరిత మరియు జాతీయ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను మరియు ఈ ఎస్ జీ ఫ్రేమ్ వర్క్‌కు అనుగుణంగా ఉండటం మరియు ప్రదర్శనకు గాను ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ !!రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ , హైదరాబాద్ లోని గచ్చిబౌలి, శాంతి సరోవర్లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియం లో గత సోమవారం జరిగిన కార్యక్రమంలో అవార్డ్ గెలుచుకుంది. హరిత క్యాంపస్ ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, పరిశోధన సహకారాలను ప్రోత్సహించడానికి, మరియు పర్యావరణ బాధ్యతను చాటిచెప్పే సంస్థలను అభినందించడానికి ఈ సదస్సు భారతదేశం నలుమూలల నుండి విద్యా సంస్థలు పాల్గొన్నాయి ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ , ఈ జాతీయ గుర్తింపు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మరియు తమ క్యాంపస్ సంస్కృతి, పాఠ్యప్రణాళిక మరియు సామాజిక కార్యక్రమాలలో సుస్థిరతను పొందుపరచడానికి కళాశాల యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిం చారనీ అభినందించారు. సంస్థ తరపున ధృవపత్రాన్ని స్వీకరించిన కేఎస్ఆర్ఎం ప్రతినిధి బృందం కు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఐ క్యూ ఏ సి డీన్ డాక్టర్ విజయ కిషోర్, శ్రీ పీ సురేశ్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సివిల్ మరియు బీ లక్ష్మయ్య, ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రవీంద్ర మూర్తి పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను నెరవేర్చాలి



**దువ్వూరు, జూన్ 4, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసిందని ఆ వాగ్దానాలను నెరవేర్చాలని వైకాపా రాష్ట్ర క్రమశిక్షణ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మూడు రోడ్ల కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అనేక వాగ్దానాలు చేశారని, అందులో ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదన్నారు. సూపర్ సిక్స్ హామీలు గాలికి పోయాయన్నారు. 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్, నిరుద్యోగులకు నెలకు 3వేలు, ప్రతి ఆడబిడ్డకు 1500 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ హామీలు నెరవేర్చలేదని కేవలం డైవర్షన్ రాజకీయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు పాటిస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్ల తెలుగుదేశం పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వీరారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 9న ఆర్ఎస్పి

## ధర్నాను జయప్రదం చేయండి

**ఎడ్యుకేషన్ మే 4 ప్రభాతవార్త :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతోందని ఆర్ ఎస్‌పి రాష్ట్ర కన్వీనర్ కె. సుబ్బరాయుడు విమర్శించారు. జూన్ 9 వ తేది ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు సంబందించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి, పెరిగిన ఇంధన ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు గణనీయంగా పడిపోయాయి. అయినా దేశంలో పెట్రోల్, డీజిల్, సీ.ఎన్.జి, వంటగ్యాస్ ధరలు తగ్గించకుండా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టింది. అలాగే పెట్రోలియం ఉ త్పత్తులపై వివిధ రకాల పన్నులు వేసి ప్రభుత్వమే ప్రజలను సొమ్మును భారీగా దోచుకుందని తెలిపారు. కాబట్టి కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు మరియు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున జూన్ 9 ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ పి నాయకులు శ్రీనివాసులు, నంద్యాల సుబ్బరాయుడు, నరసింహారావు, నరేంద్ర, గోపి పాల్గొన్నారు.

### ప్రజలకు మరోసారి వెన్నుపోటు పొడిచిన

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ నిరసన

**ప్రొద్దుటూరు, జూన్ 4, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రజలకు మరోసారి వెన్నుపోటు పొడిచిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్రెడ్డి విమర్శించారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక గాంధీ పార్క్ సమీపంలో వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వ మేనిఫెస్టోను చించి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్‌తో పాటు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా కల్పిస్తామని, మహిళలు, యువత, రైతులు, విద్యార్థులకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కన పెట్టారని ఆరోపించారు. ప్రధానంగా 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డకు ప్రతినెల 18 ఆర్థిక సహాయం చేస్తానని నమ్మించి మహిళలతో ఓట్లు దండుకున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని ఇది కాదా అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కంటే ప్రచారానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రెండు సంవత్సరాల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు, సంక్షేమ పథకాల అమలులో కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధి చేకూరిందని, ప్రస్తుతం ప్రజలు ఆ పాలనను గుర్తు చేసుకుంటు న్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దాన భంగానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, తదుపరి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి మద్దతు ఇచ్చి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెన్నుపోటుకు రెండేళ్లు..



**బ్రహ్మంగారిమఠం జూన్ 04 ప్రభాతవార్త**

బ్రహ్మంగారిమఠంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు అవినాష్‌రెడ్డిల పిలుపు మేరకు బ్రహ్మంగారిమఠం నాలుగు రోడ్ల కూడలిలో వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో బ్రహ్మంగారిమఠం మండల వైఎస్ఆర్సి పి అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో, ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను పాలకపక్షం అమలు చేయలేదని ఆరోపిస్తూ నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీల పత్రాల ప్రతులను దహనం చేసి తమ వ్యతిరేకతను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలక కూటమి వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పి బిసి సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజా, మైదుకూరు నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, యాల్లటూరు శివారెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సి పి మండల యూత్ అధ్యక్షుడు పసుపులేటి వెంకటేష్ రాయల్ ,జోగయ్య, తిప్పన నాగార్జున నాయుడు, మన్యం శంకర్ రెడ్డి, పార్టీ అభిమానులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### విద్యార్థుల జీవితాలతో

## చెలగాటమాడవద్దు

పథకం కింద మొత్తం నాలుగు వేల కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లు చెల్లించలేక, కళాశాలలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల మీద ఒత్తిడి తెస్తున్నాయి. విద్యార్థులు,వారి తల్లి దండ్రులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు, ఉద్యోగాలు పొందేటందుకు, విదేశీ విద్య అభ్యసించేందుకు సర్టిఫికెట్లు లేని కారణంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో, కళాశాల యాజమాన్యాలతో చెలగాటమాడడం ఏమాత్రం సమంజసం కాదు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కూటమి ప్రభుత్వం ఫీజు రీ ఎంబర్స్మెంట్ పథకం కింద పెండింగ్ లో ఉన్న 4000 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సర్కార్ బడుల్లో విద్యార్థుల కరువు ఎందుకో ?

విద్యను అందించాలని ఫీజుల మోత భారంగా మారుతున్నా దూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు మరికొందరు పిల్లలు దూరం అవుతున్నా హాస్టల్లో పెడుతూ కష్టాన్ని నష్టాన్ని భరిస్తూ మంచి విద్యతోపాటు ఉన్నత భవిష్యత్తును కోరుకుంటున్నారు. ఇలా పిల్లల భవిష్యత్తును కోరుకునే తల్లిదండ్రుల నమ్మకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించే ఉపాధ్యాయులు కానీ, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం పెంచగలుగుతుందా అనే ప్రశ్న అందరిలో మెదలుతున్నది. కొత్త హంగులతో ఆకర్షణీయమైన వసతులు గల పాఠశాలలు, వసతులు తక్కువన్న పాఠశాలలు భేదంనుఎవరు నేడు చూడటం లేదు కేవలం విద్యార్థులు సాధించిన ఫలితాలు, వారికి దక్కే ర్యాంకులు మార్కులు చూస్తున్నారు అందరూ. ఒకప్పుడు ఇంగ్లీష్ మీడియం అనే సాకుతో ప్రవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపేవారు, ఇప్పుడు ప్రభుత్వ బడుల్లో కూడా ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం ఉన్నా నమ్మకం పొందలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం కాకముందే స్పందించాల్సిన వారు స్పందించి మేల్కొని ప్రభుత్వ పాఠశాలల కు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. సామాన్యులకు విద్య భారం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం తగు చర్యలు, నూతన ప్రణాళిక విధానాలను చేపట్టాలని అందరూ కోరుకుంటున్నారు.

## ఘనంగా బడి పండుగ మహోత్సవం నిర్వహణ

### ఇస్లాంపురం ఉర్దూ హైస్కూల్‌లో అడ్మిషన్ల కోసం అవగాహన ర్యాలీ




అడ్మిషన్ల కోసం అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు

**పులివెందుల, జూన్ 4 , ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న "బడి పండుగ మహోత్సవం" కార్యక్రమాన్ని పులివెందుల మండలంలోని ఇస్లాంపురం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రవేశాల పెంపు లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మహ్మద్ యూనస్, ఉపాధ్యాయుడు సనావుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఐఎఫ్‌పీ బోర్డుల ద్వారా డిజిటల్ విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్ట్, షూలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి మార్గాలని, "మన ఊరి బడి మనందరి గౌరవం" అనే భావనతో వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల పురోగతిని ప్రతిబింబించే ప్రచార కరపత్రాలు, పోస్టర్లను ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. అనంతరం ఇస్లాంపురం గ్రామంలో ఇంటింటికీ ర్యాలీ నిర్వహించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితా, రహమతున్నీసా, సబీహా, అర్షియ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షాహీన్, యాస్మీన్, అంగన్‌వాడీ కార్యకర్తలు బాను, లక్ష్మీ, కళ్యాణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపద్దాల పాలనకు వ్యతిరేకంగా నిరసన..

**సుండుపల్లె, జూన్ 04, ప్రభాతవార్త:**

అపద్దాలను, మోసాలను ఆయుధంగా చేసుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి నిరసనగా వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు గురువారం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టీడీపీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలు, హామీల బాండ్లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పీటీసీ ఇస్మాయిల్, రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, ఎస్టీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చంద్ర నాయక్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, శివారెడ్డి, ఆఫ్రీద్, పెద్దినేని కాలువ బాబు, మధు, సుబ్బరాము, బూసెట్టి వెంకటేష్, రాజశేఖర్ నాయక్, హనీప్ తో పాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్న పార్టీలు

కాలేదంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చు కౌన్సర్లు ఈ విష యాన్ని బహిరంగ విమర్శిస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ కార్యక్రమాలు నియోజవర్గ స్థాయిలో నిర్వహించి విజయవంతం చేయాలంటే ఆశ మట్టి కాదు ఇక రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన మేడా రమణారెడ్డి రాజంపేట నియోజ కవర్గంలో ముఖ్యమైన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు అయితే స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ముందుండి నలపాలంటే ప్రతి నియోజకవర్గంలో వారికి భరోసా ఉండాలి వైసీపీలో స్థానిక ఎన్నికల్లో ఎగిరే వాళ్ళతోనే మూసాయి ఇదే దానిని టిడిపి కూడా ఎంచుకుంటే ఎంచుకుంటుందో లేదో వేచి చూ డాల్సిందే జగన్ సొంత జిల్లాలో స్థానిక ఎన్నికలు వైసీపీకి సవాల్ గానే చెప్ప వచ్చు. ఎందుకంటే అధికారంలో ఉన్నప్పుడు ఉండే పరిస్థితిలు వేరు .అధికారం కోల్పోయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఎంతో కీలకమని చెప్పవచ్చు. వైసిపి పార్టీ ఆవిర్భావం తర్వాత ఇంతటి ఘోర పరాభవం ఎప్పుడు జరగలేదు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మేరకు విజయవంతం అవుతుందనేది ముందున్న ప్రశ్న. అదేవిధంగా బలంగా కనిపిస్తున్న అధికార కూటమినేతలు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి అధికారాన్ని కైవసం చేసుకోవడం కూడా వారికి నల్లేరుపై నడక కాదు.

## జనరల్ సెక్రటరీ నియామకం

**దువ్వూరు, జూన్ 4, ప్రభాతవార్త:**

రాష్ట్ర వైకాపా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన కొత్తపల్లె వెంకట సుబ్బారెడ్డిని నియమించారు. ఈయన వైకాపాలో ఉంటూ మండల రాజకీయాల్లో చురుగ్గా ఉండటంతో రాష్ట్ర రైతు విభాగం జనరల్ సెక్రెటరీగా నియమించారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.